


నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 16 జులై 2024
తెలంగాణ ప్రాంతీయం

# సైబర్ వల..చిక్కితే విలవిల

- లింక్ క్లిక్..2 లక్షలు డ్రా
- పెట్రేగిపోతున్న ఆన్‌లైన్ మోసగాళ్లు
- టెక్నాలజీని వినియోగించుకొని చీటింగ్
- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు




**ఇల్లందు, జూలై 15(నినాదం న్యూస్):** ఆన్‌లైన్,సాంకేతికతను ఆధారంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు పెట్రేగిపోతున్నారు.టెక్నాలజీపై అవగాహన లేని వారికి డబ్బు అత్యవసరం ఉన్న వారికి టార్గెట్‌గా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు.కేవలం నిరక్షరాస్యులే కాదు విద్యావంతులు సైతం ఈ మోసాలకు బలవుతున్నారు.అపరిచిత కాల్స్‌కు స్పందించినా, లింక్స్ క్లిక్ చేసినా మనం వారి ఉచ్చులో పడ్డట్టే.సైబర్ మోసాలు రకరకాలుగా జరుగుతున్నాయి.వయస్సు,వ్యక్తుల విధులను బట్టి కూడా నేరాలు జరుగుతున్నాయి.ఇదే తరహాలో ఇల్లందులోని యువకుడుకి ఈ సమస్య ఎదురైంది.వివరాల్లోకి వెళ్తే..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని 24 ఏరియాకు చెందిన సూపర్ బజార్ వాసి ధీరజ్ కు ఓ అపరిచితుడు సోషల్ మీడియా ద్వారా డబ్బు ఆశ చూపించి లింకు పంపినట్లు తెలుస్తోంది.ఆ అపరిచితుడు మాటలు నమ్మిన యువకుడు లింకు ఓపెన్ చేయగా వెంటనే దాదాపు రెండు లక్షల రూపాయలు పైగా అమౌంట్ మాయం కావడం జరిగింది.మోసపోయానని గమనించిన యువకుడు ఆపరిచితుడిని ఎలాగైనా సంప్రదించి డబ్బును వెనక్కి తీసుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ వృథా అయింది.ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆ యువకుడు ఫిర్యాదు చేశాడు.

**అత్యాశకు పోవద్దు: సీఐ**

నిరక్షరాస్యులే కాదు,విద్యావంతులు సైతం సైబర్ నేరగాళ్ల బారినపడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు.బ్యాంకు వాళ్లమని,ఓటీపీ చెప్పాలని మాయమాటలతో ఖాతాల్లోంచి డబ్బులు లాకేళ్తారు.లింకులు పంపడం,పెట్టుబడి పెడితే తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బులు వస్తాయని సైబర్ క్రిమినల్స్ ప్రకటనలను చూసి చదువుకున్న వారు సైతం అత్యాశకు పోయి మోసపోతున్నారని,అత్యాశకు పోవద్దని ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ సూచించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పట్టణంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామనితెలిపారు.సైబర్ నేరగాళ్ల బారిన పడిన వెంటనే 1930కు డయల్ చేస్తే పోగొట్టుకున్న డబ్బును రికవరీ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఆన్‌లైన్ నేరాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో పాఠశాలల్లోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైబర్ వారియర్స్ పేరుతో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుమన్నారు.ఎవరికీ ఓటీపీలు చెప్పవద్దు,అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని ప్రజలకు సూచిస్తున్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15(నినాదం న్యూస్ )**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయం లో వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సూచించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన సోగాల విగ్నేశ్వర్ కుమారుడికి బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామానికి చెందిన బామ్నే అర్చన తనకు మైనారిటీ గురుకులంలో పరుగు సేవలసిందే ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం ఇస్గాం గ్రామానికి చెందిన అల్లం విమల తాను శారీరక దివ్యాంగురాలినని తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం సాలెగూడా గ్రామపంచాయతీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన వేల్పుల రాజేశ్వరి అడ ప్రాజెక్టు పునరావాసంలో భాగంగా భాగ్యనగర్ కాలనీలో ఒకే నెంబర్ గల ప్లాటును ఇద్దరికీ కేటాయించడం జరిగిందని, ఒకరికి మరొక ప్లాటును కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం రాజురా గ్రామస్తులు తమ గ్రామాన్ని మోతుగూడ గ్రామపంచాయతీ నుండి తొలగించి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన బామినే యశోద తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన రైతులు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన లెండుగురె బాబురావు తాను సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయ మై తనకు న్యాయం చేయాలని కోరుకుంటూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం రొంపల్లి గ్రామానికి చెందిన పంద్రం బాపురావు తన పేరిట గల పట్టా భూములను పాసు పుస్తకంలో నమోదుచేసి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం ఉసెగాం గ్రామానికి చెందిన మొతివర్ అరుణాబాయి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### అంగన్వాడీల టీచర్స్, ఆయాల

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి

- అంగన్వాడీల టీచర్స్, ఆయాల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి



మిర్యాలగూడ, జూలై 15(నినాదం న్యూస్) అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సిఐటీయు) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియూ రాష్ట్ర నాయకులు డి.మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలపై జరగబోయే అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. జీఓ 10ని రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంచుతూ, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని దానికోసం కొత్త జీఓ ఇవ్వాలని కోరారు. హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలని, 24 రోజుల సమ్మె వేతనం, ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ సమయంలో టీచ ర్కు 2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యం -మిగతా 2లో

# అక్రమ కట్టడాలపై కొరడా





- నోటీసులు ఇచ్చిన స్పందించని అక్రమ నిర్మాణాలు, శిథిలావస్థలోని కట్టడాలు కూల్చివేత..
- మున్సిపల్ కమిషనర్. ఎం డి. యూసఫ్

మిర్యాలగూడ, జూలై 15:-(నినాదం న్యూస్) మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో శిధిల, అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు తొలగించే కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. పట్టణంలోని పలు వార్డులలో అక్రమ కట్టడాలు, శిథిలావస్థలోని భవనాలు, రోడ్డు అక్రమణలను కట్టడి చేసేందుకు గాను మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎన్ని పర్యాయాలు నోటీసులు

-మిగతా 2లో

# మెదడు వాపు వ్యాధి ప్రాణాంతకం

**-జాగ్రత్తలు పాటించి పిల్లలను కాపాడుకుందాం.**
**-ఉపాధ్యాయులు, విద్యార్థులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి.**
**-వైద్య అధికారి రఘుబాబు.**



**చేవెళ్ల జూలై 15( నినాదం న్యూస్):-** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 9-15 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులందరికి మెదడు వాపు వ్యాధి నుంచి రక్షించాలని వైద్య అధికారి రఘుబాబు అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న ఎంపిడిఓ కార్యాలయంలో ఎంఈఓ సయ్యద్ అక్బర్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులతో సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలూర్ ప్రాథమిక వైద్య అధికారి రఘుబాబు మాట్లాడుతూ మెదడు వాపు వ్యాధి నుండి పిల్లలను రక్షించడానికి 9 నెలల నుండి 15 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ను తప్పనిసరిగా ఇవ్వాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో ఒక పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించబోతున్నారు. రంగారెడ్డి,వికారాబాద్ మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి 9-15 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులందరికీ జూలై 25 నుండి ఆగస్టు 15 లోపు దశల వారీగా ప్రతి విద్యార్థికి ఈ వ్యాక్సిన్ ను రెండుసార్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ వ్యాక్సిన్ గురించి విద్యార్థులందరికీ మరియు తల్లిదండ్రుల సమావేశంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులు రాకుండా చూడవచ్చని తెలిపారు. కాబట్టి ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయులు నోడల్ ఉపాధ్యాయులుగా ఉంటూ పరిశుభ్రత గురించి విద్యార్థులందరికీ పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి విద్యార్థులకు అన్ని జాగ్రత్తలు తెలియజేయాలని,గ్రామపంచాయితీ కార్మికుల సహకారంతో పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవళిక అనూష,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**ఖైరతాబాద్ జులై 15 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎత్తరి మారయ్య, ప్రభాకర్ లు మాట్లాడుతూ.. వడ్డెర కులస్తులు వెనుకబడిన తరగతులకు చెందిన కాయ కష్టం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న కష్టజీవులని అన్నారు. అలాగే తమ జాతి వారు కష్టం చేస్తూ మరణించిన ఏడల ప్రమాద బీమా కింద 25 లక్షల రూపాయలను మంజూరు చేయాలని కోరారు. వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వం ఇచ్చిన ఎకరా భూమి, ఒక కోటి రూపాయలను ఐదు ఎకరాలకు పెంచుతూ భవన నిర్మాణం కోసం ఐదు కోట్ల రూపాయలను కేటాయించాలని అన్నారు. అట్టి భవనానికి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు గండయ్య, శివరాత్రి వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ రిటైర్డ్ ఏ ఈ రామారావు నిర్వాకంతో చెరువులో నాలాలు కబ్జా

**శాశ్వత ఉద్యోగి నియమించి చెరువు నాలాలు కబ్జా నుండి కాపాడాలి**




**కుత్బుల్లాపూర్, జూలై 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో సర్కిల్ పరిధి లోని పలు చెరువులు ఆక్ర మణకు గురై అక్రమ నిర్మాణాలు చేపట్టుటకు పది సంవత్సరాల క్రితం రిటైర్ అయిన ఇరిగేషన్ ఏఈ రామారావు నిర్వాకమే కారణమని బిజెపి నేత ఆకుల సతీష్ సోమవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ చెరువులు నాలాలు కబ్జాకు గురికాకడా రక్షించబడాలంటే శాశ్వత ప్రాతిపదికన విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగ నియమించాలని వినతి పత్రంలో కోరారు. నాలాల కబ్జాలు నివారించి ఎస్ ఎన్ డి పి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఫిర్యాదులో వివరించారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావును మర్యాదపూర్వకంగా కలిసిన చైతన్యపున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 15 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావును కుత్బుల్లాపూర్ నియోజక వర్గం "బి" బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటి రెడ్డి చైతన్య పున్నారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు. చైతన్య పున్నారెడ్డి. కుత్బుల్లాపూర్ "బి" బ్లాక్ లో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై సునీతారావుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనొళ్ల లక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి జాజాల రమ్య, బి బ్లాక్ ప్రదానాధ్యక్షురాలు ఎం.దుర్గ, బి బ్లాక్ ఉపాధ్యక్షురాలు యాశ్మీన్ సుల్తానా,129 డివిజన్ అధ్యక్షురాలు అమ్మాజీ, "ఏ" బ్లాక్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జాజాల అర్చన తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డ్రగ్స్ కేసులో ప్రముఖ బాలీవుడ్ నటి రకుల్ ప్రీతిసింగ్ సోదరుడు అమన్సింగ్



**శేరిలింగంపల్లి (నినాదం న్యూస్) :** మంత్రి ఆదేశాల మేరకు డ్రగ్స్ మాఫియా పైన ఉక్కుపాదం మోపిన సైబరాబాద్ పోలీసులు. ఇప్పటికే పటిష్ట నిఘా పెట్టిన పోలీసులు, నార్కోటిక్స్ బృందంతో కలిసి ఎక్కడికక్కడ భారీ ఎత్తున తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ సరఫరాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రాజేంద్రనగర్ లో పక్కా సమాచారంతో తనిఖీలు చేపట్టారు.రాజేంద్రనగర్ డివిజన్లో ఐదుగురు నైజీరియన్లను అరెస్ట్ చేశారు. అదే విధంగా నైజీరియన్ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న మరో ఐదుగురుని కూడా అరెస్ట్ చేశారు.సినీరంగానికి చెందిన పలువురు ప్రముఖులతో పాటు వ్యాపారవేత్తలను సైతం అరెస్ట్ చేశారు. పట్టుబడ్డ వారిలో రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్సింగ్ ఉన్నారు. గతంలో డ్రగ్స్ కేసులో రకుల్ ప్రీత్ సింగ్ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారు. నార్కోటిక్ బ్యూరో, ఎస్ ఓటీ, రాజేంద్రనగర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. నిందితుల వద్ద నుంచి రూ. కోట్ల విలువైన 200 గ్రాములకు పైగా కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. వీరు పలువురు వీఐపీలకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఉర్దూఘర్ షాదీ ఖానాను పునరుద్ధరించాలని ధర్నా

**-కాడా అధికారికి వినతిపత్రం**



**కోడంగల్ జులై 15 నినాదం న్యూస్ :** కోడంగల్ పట్టణ కేంద్రంలో నిర్మించిన ఉర్దూఘర్ షాదీ ఖాన శిథిలావస్థకు చేరిందని, దానిని పునర్మించాలని,ఏఐఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో కోడంగల్ పట్టణంలో కోడంగల్-తాండూరు రహదారిపై పై ముస్లిం నాయకులు ధర్నా నిర్వహించారు.ధర్నా కొనసాగించడంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి తెలుసుకున్న స్థానిక సిఐ శ్రీధర్ రెడ్డి ఘటనాస్థలికి చేరుకుని తమ సమస్యను కాడా అధికారి తో చెప్పుకోవాలని, ధర్నా చేయడంతో ఇతరులకు ఇబ్బందులు ఎదురవుతాయనీ సర్ది చెప్పడంతో,అక్కడి నుండి కాడా కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కాడా అధికారి వెంకట్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. షాదిఖానా ను పునర్మించాలనీ, దానికి సరిపడా నిధులను కేటాయించి, త్వరగానే పనులు మొదలుపెట్టాలనీ తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనీ కాడా అధికారి వెంకట్ రెడ్డి తో వారు విన్నవించారు. ఈకార్యక్రమంలో ఐఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ ఆదిత్య ఫార్చున్ హైట్స్లో విషాదం

**-ఒకరు మృతి మరో ఇద్దరికి గాయాలు**

**-నిర్మాణ కంపెనీ నిర్లక్ష్యం వల్లే చనిపోయాడని బంధువుల ఆరోపణ**



**మియాపూర్ (నినాదం న్యూస్):** నిర్మాణంలో ఉన్న భవనంలో ప్రమాదవశాత్తు లిఫ్ట్ కేబుల్ తెగి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..హఫీజ్ పేట్ మంజీర రోడ్డులో ఆదిత్య ఫార్చున్ హైట్స్ పేరుతో హై రైస్ బిల్డింగ్ నిర్మిస్తున్నారు. అదే కంపెనీలో ఉప్పల లక్ష్మీనారాయణ (56) సైట్ ఇంజనీర్ గా 10 సం రాలుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం నిర్మాణంలో ఉన్న భవనంపైకి లక్ష్మీనారాయణ పనిమీద వెళ్ళాడు. అయితే ఈ క్రమంలో 9వ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు లిఫ్ట్ కేబుల్ తెగి కిందపడడంతో లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు.ఇద్దరికికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు ఉదయ్ కంపెనీ నిర్లక్ష్యం వల్లే తన తండ్రి మృతి చెందాడని పోలీసులు కూడా కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు.

# ఏజెన్సీ గ్రామాలలో దోమల బెడద

**-దోమల నిర్మూలన చర్యలు శూన్యం**
**-దోమల ఆవాసాలుగా సైడ్ డ్రైనేజీలు**
**దోమల మందు పిచికారి ఎక్కడ?**
**-పంచాయతీలలో కనపడని బీజింగ్ పౌడర్‌లి**
**-దోమతెరలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**ఆళ్లపల్లి జూలై 14 నినాదం న్యూస్ :** మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామాలలో దోమలు విజృంభించడం అవి కట్టడికి చర్యలు తీసుకోకపోతే ప్రజల ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. దోమల ద్వారా వచ్చిన రోగాలు ముఖ్యంగా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు గ్రామస్తుల ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తున్నాయి. మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో తొలకరి చినుకులు వచ్చినాయి అంటే చినుకు పడితే చిత్తడే అన్న చందంగా అంతర్గత రహదారులు బురద మయంగా చేరి దోమలు ఈగలు విజ్రమిస్తున్నాయి. వర్షాకాలం కావడంతో ప్రజల గుండెల్లో భయం పెట్టుకొని బతకాల్సిన సమయం వచ్చిందని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఈ వర్షాల వలన డెంగ్యూ, మలేరియా అంటువ్యాధులు సంభవించే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు. ఒకపక్క వ్యాధుల సీజన్, ఎక్కడ చూసినా జ్వర బాధితులే ఇటు చూస్తే ఇంటా బయట దోమలు మోత కనీస నివారణ చర్యలు కూడా లేకపోవడంతో పల్లె జనాన్ని పగలు రాత్రి తేడా లేకుండా దోమలు కుట్టేస్తున్నాయి. దీంతో పారిశుధ్యం పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుంది. దోమలు ప్రజానీకానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఒకవైపు వర్షాకాలం మరోవైపు పల్లెల్లో దోమల తీవ్రత పెరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వాటి నిర్మూలనకు దోమల మందు పిచికారి పాకింగ్ చేయాల్సి ఉండగా ఆ ఊసే కరువైంది. గతంలో మండలంలో కొన్ని ప్రధాన గ్రామాలలో దోమల మందు పిచికారి చేసేవారు కానీ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరాక పిచికారి అంటే ఏమిటో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా ఈ సీజన్లో దోమల బెడద తీవ్రంగా ఉన్న అధికార యంత్రాంగం దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మండలంలో పలు గ్రామాల్లో డ్రైనేజీ లేక మురుగు నీరు అంతా ఎటు వెళ్లినందుకు లేకపోవడంతో ఇలా ఇళ్ళ ముందే తిష్ట వేసి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది. ఇది ఇలా ఉందంటే గ్రామాలకు అధికారులు కనీసం దోమల మందు ఒకసారి కూడా పిచికారి చేయలేదని ప్రజల వద్ద నుండి పరోపణలు వినిపిస్తున్నాయి.

# అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించాలి

**-వర్షాన్ని సైతం లెక్కచేయని అంగన్వాడీలులి**
**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా**
**- భారీగా తరలొచ్చిన అంగన్వాడీలు**



**ఇల్లందు,జూలై15(నినాదం న్యూస్):** అంగన్వాడి కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఇల్లందు, టేకులపల్లి ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీగా తరలివచ్చారు అంగన్వాడిలు.సిఐటియు జిల్లా నేతలు ఈసం వెంకటమ్మ,అబ్దుల్ నబీ మాట్లాడుతూ..తక్షణమే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని అంగన్వాడి కార్యకర్తలకు బలవంతపు పదవి విరమణ ఆపివేయాలని,అంగన్వాడీ కార్యకర్తలకు జీతాన్ని పెన్షన్ రూపంలో అందించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న నిరసన శిబిరాల వద్దకు వచ్చి ఇచ్చిన హామీలను అధికా రంలోకి వచ్చాక విస్మరిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం అంగ న్వాడీలతో వ్యవస్థను తీరు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తే వారికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. అంగ న్వాడి సమస్యలు పరిష్క రించేంతవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ధర్నాలు మం డల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి కిరణ్ విద్యార్థి నాయకులు హరికృష్ణ అభిమన్యు పాల్గొని సంఘీ భావం తెలిపారు.

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా:ఎమ్మెల్యే**

అంగన్వాడీల సమస్యలను ప్రభు త్వ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చారు.ఈనెల 24 నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ సమస్యపై ప్రస్తావించి పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు.నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నారని అదే రీతిలో అంగన్వాడీ సమస్యను సైతం పరిష్కరించే న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా గోపగోని సుజాత 2వ వర్ధంతి

**చౌటుప్పల్ జులై 15(నినాదం న్యూస్ )**అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని అమరుల త్యాగాలు ఎన్నటికీ వృధా కావని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా అన్నారు. సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యురాలు చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ 16 వార్డు మెంబర్ గోపగోని సుజాత 2వ వర్ధంతి ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ముందుగా గోపి గోని సుజాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఎండి పాషా మాట్లాడుతూ గోపగోని సుజాత వార్డ్ మెంబర్ ఉన్న కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. అదేవిధంగా అమరుల పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని అమరుల త్యాగాలు ఎన్నటికీ వృధా కావని అన్నారు. పేదలపై పెను భారం మోపుతూ ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేసే ప్రభుత్వ వ్యతిరేక విధానాల మీద నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేది కమ్యూనిస్టులు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ, జిల్లా కమిటీ సభ్యురాలు అవ్వరు రామేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 17వ వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్,9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్, మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య, నాయకులు బత్తుల లక్ష్మయ్య, అవ్వరు గోవర్ధన్, బత్తుల దాసు, ఉష్కాగుల రమేష్,ఎండి ఖయ్యూం పాషా, ఉష్కాగుల శ్రీను, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రమేష్, మనోజ్ కుమారు తూర్పునూరు మల్లేష్ ఎండీ ఖాసీం, గంట శంకర్ రెడ్డి మహేష్, లక్ష్మయ్య, స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దేవలపల్లిలో ఘనంగా రావుల రాఘవయ్య ఏడవ వర్ధంతి



**కుత్బుల్లాపూర్, జూలై 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి కార్పొరేటర్ తండ్రి రావుల రాఘవయ్య ఏడవ వర్ధంతి ఆయన స్వగ్రామం పెద్దదేవులపల్లి లో స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. రాఘవయ్య వర్ధంతి సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్ద దేవులపల్లి గ్రామంలో రాఘవయ్య స్థూపం వద్ద గ్రామస్తులతో కలిసి రావుల శేషగిరి కుటుంబ సభ్యులు అతని సహోదరులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ అంబటి రాము, సిపిఎం సీనియర్ నాయకులు లక్ష్మయ్య, గ్రామస్తులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## వినియోగదారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తాం

**- నేషనల్ కన్జ్యూమర్స్ రైట్స్ కమిషన్**



**ఖైరతాబాద్‌బీ జూలై 15 (నినాదం న్యూస్):** వినియోగదారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని నేషనల్ కన్స్యూమర్స్ రైట్స్ కమిషన్ తెలిపింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కమిషన్ రాష్ట్ర చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ వనపర్తి జిల్లా చైర్మన్ గా నియమితులైన మౌనికాకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ రాష్ట్ర చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ గోపి గౌడ్ లు మాట్లాడుతూ... వినియోగదారులు తమ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో అన్ని జిల్లాల్లో కమిటీలు ఏర్పాటుచేసి ప్రతి ఒక్క గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషన్ నాయకులు తిరుపతయ్య, శివరాములు, రమేష్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నా ప్రాణాలకు రక్షణ కల్పించండి

**- రియల్ ఎస్టేట్ వ్యాపారి మహేశ్వర్ రెడ్డి ఆవేదన**

**ఖైరతాబాద్ జులై 15 (నినాదం న్యూస్) :**



నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ అనే ఒక ఎన్జీవో ముసుగు వేసుకున్న ప్రశాంత్,విజయ్ రాఘవన్ అనే వ్యక్తులతో కలిసి నన్ను ఇసుక లారీలతో గుద్దిస్తామని, నీ ప్రాణాలను తీస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో రిజిస్టర్ కానటువంటి ఒక ఎన్జీవో సంస్థను అడ్డం పెట్టుకుని న్యాయపరంగా తేల్చుకోవాల్సిన వ్యాపార విషయాలను అక్రమంగా చట్టవ్యతిరేకంగా తనను బెదిరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి, పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. తనకు ఎటువంటి నష్టం జరిగిన నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ అని ఎన్జీవో సభ్యులమని చెబుతున్న ప్రశాంత్,విజయ్ రాఘవన్ లదే బాధ్యత అని అన్నారు. తనను మానసికంగా వేధిస్తూ భౌతికంగా కూడా దాడులు చేస్తామంటున్న వీరి పై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ తెలియజేశారు.

# ప్రకృతి వనంలో నాగులమ్మ గుడి

**కాటారం జూలై 15 నినాదం న్యూస్:**నాగులమ్మ ఆలయం.. భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదాన్ని పంచుతోంది. కుటుంబంతో కాసేపు సరదాగా గడపాలనుకునేవాళ్లకు ఈ ప్రదేశం చక్కని టూరిస్ట్ ప్లేస్, దారి గుండా చెట్లు.. వీచే చల్లని గాలులు మనసును మైమరిపిస్తాయి. ఆలయం చుట్టూ పచ్చని తీగల పొదరిల్లు. చెట్లు కట్టిన ఊడల ఉయ్యా లలు.. కోతుల ఆటలు.. పక్షుల కిలకిల రాగాలు.. అక్కడక్కడ చిన్న చిన్న సెలయేళ్లు.. పక్కనే ప్రవహిస్తున్న బొగ్గుల వాగు.. మనల్ని మరో అందమైన లోకంలోకి తీసుకెళ్తాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని కొయ్యూరు దగ్గరలోని నాగులమ్మ దేవాలయం ఉంది. ప్రతి బుధ, గురు, ఆదివారా ల్లో చుట్టు పక్కల జిల్లాల నుంచి కూడా భక్తులు. పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. రోజుల్లో ఆలయ ప్రాంగణం జనాలతో కిక్కిరిసిపోయి మినీ మేడారం గా అనిపిస్తుంది. ఇక్కడికి వచ్చిన భక్తులు మొదటగా నాగులమ్మ తల్లిని దర్శించు కుని మొక్కులు తీర్చుకుంటారు. తర్వాత చెట్ల కింద వంట చేసుకుని తింటారు. ఈ చుట్టు పక్కల ప్రాంతాలోని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని మొదటగా నాగుల మ్మకే సమర్పిస్తారు. అక్కడే కొలువుతీరిన పోత రాజుకు కోళ్ళు, మేకలను బలిస్తారు. ఇక్కడి నాగులమ్మ దేవత కొలిచిన వెంటనే కరుణించే కొంగుబంగారంగా పేరుపొందింది. నాగులమ్మ సన్నిధిలో కాసేపు ఉన్నా కష్టాలు అన్నీ మర్చిపోవచ్చు అని భక్తులు నమ్మకం ఆలయంలోని అమ్మవారికి మొదటి నుంచి మేడారం తరహాలో గిరిజనులే పూజలు చేస్తున్నారు. కాగా ఇదంతా బాగానే ఉన్నాకాని నాగులమ్మ ఆలయ పరిసరాల్లో మాత్రం పరిశుభ్రత వెరసి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. ఆలయ





పరిసరాల్లో కుటుంబ సమేతంగా వచ్చిన వారు భోజనాలు, విందులు చేశాక వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడే పడవేయడంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో అక్కడికి వచ్చే భక్తులకు ప్రమాదం పొంచి ఉందనే చెప్పుకోవచ్చు. వర్షాకాలం నేపథ్యంలో తినుబండారాలపై ఈగలు వాలుతున్నాయి. దీనితో అనారోగ్యం భారిన పడే అవకాశం ఉంది.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో పారిశుద్య చర్యలు చేపట్టి భక్తులకు చక్కని వసతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**మహిమగల నాగులమ్మ తల్లి : గుర్రాల లక్ష్మి గారేపల్లి**

నాగులమ్మ తల్లి ఎంతో మహిమగలదని విన్నా. అందుకే అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చా. చాలామంది ఈ ఆలయం గురించి చెప్పారు. అందుకే ఇక్కడికి వచ్చా. ఆలయ వాతావరణం చాలా బాగుంది. కుటుంబంతో వస్తే చాలా బాగుంటుంది.

## చొప్పదండి, ఆర్నకొండలో అమ్మ మాట - అంగన్వాడి మాట కార్యక్రమం



**చొప్పదండి జూలై 15 (నినాదం న్యూస్):** చొప్పదండి మండలం మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమంపై సోమవారం రోజున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడికి పంపించాలని వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఆర్నకొండలో హైస్కూల్లో కూడా కార్యదర్శి రాజమల్లయ్య ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ , ఆశా వర్కర్లు, వివో లు, హెల్త్ డిపార్ట్మెంట్ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బాయ్స్ హై స్కూల్ హెచ్ఎం వి.రాజిరెడ్డి , పిఈటి. కృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు టీ.రమాదేవి, పి.రేణుక, వార్డ్ ఆఫీసర్స్ సాయి కృష్ణ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వృద్ధ, అనాధ శరణాలయంలో వి.జె.ఆర్ పుట్టినరోజు వేడుకలు





**మునగాల,జులై 15 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంనకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ యువజన నాయకులు ఉప్పుల జానకి రెడ్డి (వి.జె.ఆర్) తన యూత్ సభ్యుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను మండల పరిధిలోని ముకుందాపురం ఇందిరా వృద్ధ అనాథ శరణాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అనాధ శరణాలయంలో వృద్ధులు, అనాథలు యూత్ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ... పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు.పుట్టినరోజున వృద్ధులకు, అనాథలకు, అన్నదానం చేయడం వారికి ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. అనంతరం జానకిరెడ్డి మాట్లాడుతూ....ఈ ప్రాంతంలో ఉన్న ఇందిరా వృద్ధ అనాథ శరణాలయంలో తన పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం నిజంగా నా అదృష్టం, ఏమి పెట్టి కొనుక్కున్న ఈ ఆనందం దొరకదని,చాలా సంతోషంగా ఉందని,అన్నదానం మహాదానమని,అన్నం భుజించి ఇక చాలు అన్న విషయం ఒక అన్నదానంకు మాత్రమే ఉంటుందని పెద్దలు చెబుతుంటారని ఆకలితో అలమటించే.... నిలువ నీడలేని నిరాశ్రయులకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని కోరారు. ఈ వేడుకలలో జానకి రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు విజయ వి.జె.ఆర్ యూత్ సభ్యులు గరపాకుల సతీష్, మానుపటి నాగరాజు,సిరికొండ నవీన్,సిరికొండ రామకృష్ణ,పగ్గిళ్ల రవి,రాకేష్,సతీష్,గోవర్ధన్, గోపి,రాంబాబు,రంజిత్,నవీన్ తోపాటు వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూములను సర్వే చేయండి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**భీమదేవరపల్లి జూలై 15 (నినాదం న్యూస్)** ఉత్తర తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ భూములను సర్వే చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఏ చాడ వెంకటరెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టరుకు లేఖ రాసారు. సోమవారం లేఖలో పేర్కొన్న వివరాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. పురాతన శ్రీవీరభద్రస్వామి దేవాలయానికి దాతలు భూములను దానపూర్వకంగా సాదాబైనామా ద్వారా రాసి ఇచ్చారని పేర్కొన్నారు. ఆలయానికి అప్పగించిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో దేవుని భూములను సర్వేచేసి హద్దులు నిర్ణయించాలని కోరారు. దేవాదాయ, రెవెన్యూ శాఖ ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో భూములు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆలయ ఈ.ఓ తెలిపిన వివరాలు ఇచ్చిన సర్వే నంబర్లను కలెక్టరుకు అందజేయడం జరిగిందన్నారు.

## పోయిన సెల్ ఫోన్ అప్పగించిన వన్ టౌన్ పోలీసులు




**బెల్లంపల్లి జులై 15 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తీకి చెందిన మాదరబోయిన తరంగిణి అనే మహిళ తన సెల్ ఫోన్ జూన్11న బస్సులో ప్రయాణం చేస్తున్న క్రమంలో ఎఎంసి బస్టాప్ వద్ద పోగొట్టుకుంది. తన సెల్ ఫోన్ పోయిందని గ్రహించిన ఆమె వెంటనే మీ సేవలో,సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో ఫిర్యాదు చేసింది.ఆమే ఫిర్యాదు అందుకున్న వన్ టౌన్ సిఐ దేవయ్య,సిఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ ఇవి రామకృష్ణ లు తమ సిబ్బందిని అప్రమత్తం చేసి సెల్ ఫోన్ ను గుర్తించి సోమవారం బాధితురాలి తండ్రికి అప్పగించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నా, దొంగిలిం చబడినా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మీ సేవలో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఆ వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో నమోదు అవుతా యని తెలిపారు.సెల్ ఫోన్ వినియోగదారులు తాము సెల్ ఫోన్ కొనుగోలు చేసిన సమయంలో తప్పనిసరిగా సంబంధిత బిల్లులు, ఐఎంఈఐ నెంబర్ లు భద్రపరచాలని సిఐ తెలిపారు.ముఖ్యంగా ఎవరైనా అపరిచితులు సెల్ ఫోన్ లు అమ్మే ప్రయత్నం చేస్తే వాటిని కొనకుండా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నేటి సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సెల్ ఫోన్ ల పట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సిఐ సూచించారు.తమ సెల్ ఫోన్ పోయిందని తెలియజేసిన వెంటనే స్పందించి అనతికాలంలోనే తమ ఫోన్ ట్రాకింగ్ చేసి అప్పగించిన వన్ టౌన్ సిఐ,సిబ్బంది కి బాదితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలందరూ సుఖశాంతులతో పండుగలు జరుపుకోవాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జులై 15 (నినాదం న్యూస్)** ప్రజలందరూ సుఖశాంతులతో పండుగలు జరుపుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ వెంకటాపురం డివిజన్లోని ఆలయ కమిటీలకు బోనాల చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్లు సబితా అనిల్ కిషోర్, మీనా, ప్రేమ్ కుమార్, సునీత, రాజ్యలక్ష్మి, పార్టీ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మురుగేష్, శోభన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం

**అల్వాల్, జూలై 15( నినాదం న్యూస్)** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నీ మచ్చ బొల్లారం డివిజన్ లోని ధర్మారెడ్డి కాలనీలో భారీ మొత్తంలో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మార్వాడి కి చెందిన అశోక్ (25) అనే వ్యక్తి ఇంట్లో గంజాయి ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు సోదాలు నిర్వహించారు. అతని వద్ద నుండి సుమారు రెండు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాహుల్ దేవ్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## కొత్తకొండ ఆలయ అర్చకులుగా సందీప్

**నియామక పత్రం అందించిన మంత్రి పొన్నం**



**భీమదేవరపల్లి జూలై 15 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని సుప్రసిద్ధ కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో ముఖ్య అర్చకులుగా పనిచేస్తూ మరణించిన నందనం సదానందం స్థానంలో తన పెద్ద కుమారుడు నందనం సందీప్ కుమార్ ను కారుణ్య నియామకం ప్రకారం అర్చకులుగా నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హుస్నాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రం ను సందీప్ కుమార్ అందుకున్నాడు. త్వరితగతిన తనను అర్చకులుగా నియమించినందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, అదనపు కమిషనర్ శ్రీమతి కూరాకుల జ్యోతి, ప్రాంతీయ సంయుక్త కమిషనర్, రామకృష్ణారావు, వరంగల్ జోన్ ఉప కమిషనర్ శ్రీకాంత్ రావు, వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ శ్రీమతి రామాల సునీత, ఆలయ ఈవో పి కిషన్ రావు లకు సందీప్ కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్జాతీయ బెటర్ కాటన్ సమావేశంలో పాల్గొన్న జమ్మికుంట వాసి



**జమ్మికుంట జులై 15 (నినాదం న్యూస్)** అంతర్జాతీయ బెటర్ కాటన్ సమావేశం టర్కీ దేశంలోని ఇస్తాంబుల్‌లో ఇటీవల నిర్వహించిన సమావే శానికి బెటర్ కాటన్ లో పనిచేస్తున్న 27 దేశాలకి సంబంధించిన ప్రముఖులు పాల్గొనగా అందులో జమ్మికుంటకు చెందిన నీడగొని మల్లేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారతదేశం నుండి అనేకమంది ప్రముఖులు పాల్గొనగా అందులో తెలంగాణలోని కరీంనగర్ వరంగల్ బీసీఐ ప్రాజెక్టులో పనిచేస్తున్న జమ్మికుంట నివాసి అయినా మ్యాడగొని మల్లేష్ అంతర్జాతీయ బెటర్ కాటన్ సమావేశంలో పాల్గొనడ%శీ% విశేషం. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీసీఐ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు గురించి వివరించారు. గత కొన్ని సంవత్సరాల నుండి పునరుత్పాదక వ్యవసాయంలో ఉన్న అంశాలు భూసారాన్ని పెంచుకోవడం, మారుతున్న వాతావరణానికి తట్టుకొని వ్యవసాయంలో దిగుబడులు సాధించడం, రైతు తన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వ్యవసాయం చేయాలని శిక్షణల ద్వారా అవగాహన కలిగించడం వల్ల భవిష్యత్తు తరాల వారికి సారవంతమైన భూమి అందించాలంటే తప్పనిసరిగా రీజనరేటివ్ అగ్రికల్చర్ ఉపయోగపడుతుందని రైతుల అభిప్రాయాలను తన ప్రసంగంలో తెలిపారు. ఈ అంతర్జాతీయ సమావేశంలో బెటర్ కాటన్ సీఈఓ మేక్ క్లయ్ సి ఓ ఓ బెటర్ కాటన్ స్టాఫ్ గార్డ్ తతరులు పాల్గొన్నారు.

## పాట ఆవిష్కరణ

**మంథని జులై 15 (నినాదం న్యూస్)**

తెలంగాణ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని కళాకరుడు డాక్టర్ ఎస్వీఆర్ వెంకటేష్ రాసిన పాటను సోమవారం మంథని పట్టణం మంత్రి క్యాంపు నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల రమేష్ బాబు, డా చీమల కోటేశ్వరమ్మ , మంథని సత్యం, తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ విధి విధానాలపై కాంగ్రెస్ సంబరాలు

## కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

**కరీంనగర్, జులై 15(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు నేడు రాష్ట్ర ప్రభుత్వం వారు స్పష్టమైన ఆదేశాలు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ లో సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరా చౌక్ లోని పాలచారులకు ఆటో కార్మికులకు ప్రయాణికులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు హామీ నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అంటే రైతు పక్షపాత ప్రభుత్వమని రైతాంగానికి పెద్దపీట వేయడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన మరొక రాజకీయ పార్టీ లేదని గతంలో ఎన్నో పార్టీలు రైతుల పట్ల కపట ప్రేమ చూపించారు తప్ప వారిని ఆదుకునే ప్రయత్నం ఎన్నడూ చేయలేదని ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ గారు పేర్కొన్నారు. ఇప్పటికే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంతో విశ్వసనీయత పెరిగిందని ఇక రాబోయే కాలంలో ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ



అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కే. సిరాజ్ హుస్సేన్, నాయకులు పడిశెట్టి భూమయ్య, సర్దార్ దన్నా సింగ్, వీర దేవేందర్ పటేల్, చింతల కిషన్, శ్రీకాంత్, కటకం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తా

**– ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బొంగోని శంకర్ గౌడ్**



**సుల్తానాబాద్, జూలై 15 (నినాదం న్యూస్):** సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తానని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బొంగోని శంకర్ గౌడ్ ఉద్యోగులకు అభయమించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలం ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘం కనుకుల లో ఉద్యో గుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొంగోని శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కేశెట్టి విక్రమ్ ని క లిసి జీవో నెంబర్ 44 మాకు కూడా వర్తింప జే యాలని జిల్లా సహకార సంఘం ఉద్యోగులు మ ర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజే స్తూ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ సహకార సంఘ ఉ ద్యోగుల సమస్యలపై అధికారుల దృష్టికి తీసు కెళ్తాలని అభయమించారు. అలాగే కటప్ డేట్ తర్వాత జీవో 44 వర్తింప జేయడానికి తన వం తు కృషి చేస్తానని పేర్కొన్నారు.కలిసిన వారి లోనగేష్ ,క్రాంతి ,శివ ,రాజు ,మహేష్ పాల్గొన్నారు.

## నాగార్జున డెయిరీ యాజమాని ఆస్తులపై ఐటి అధికారులు విచారణ చేపట్టాలి

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ - ప్రభాకర్ రావు ఆస్తుల పై ఐటీ జాయింట్ కమిషనర్‌కు ఫిర్యాదు**

**జమ్మికుంట, జులై 15 (నినాదం న్యూస్):** హుజురాబాద్‌లోని పాల డెయిరీ యాజమాని ఆస్తులపై ఐటి అధికారులు దాడులు చేసి విచారణ చేపట్టాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రభాకర్ రావు ఆస్తుల పై ఐటీ జాయింట్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు సంపత్ తెలిపారు. నాగార్జున డైరీ, గణపతి సీడ్స్ అధినేత ఐటీ ఎగవేస్తూ అక్రమ ఆస్తులు సంపాదించారని వెంటనే ఆయన ఆస్తులపై ఐటి అధికారులు మెరుపు దాడులు చేయాలన్నారు. ఆయన పాల డైరీలో స్వచ్ఛమైన పాలు అమ్మడం లేదని పాల పొడితో తయారుచేసిన పాలను అమ్ముతూ వేలమంది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ పాల పొడితో పాలను తయారు చేస్తూ కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ప్రభాకర్ రావు అక్రమ ఆస్తుల తో తప్పుడు లెక్కలు చేస్తూ ఐటి ఎగవేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన తోపాటు ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లను కూడా సోదా చేస్తే కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు బయటపడతాయని పేర్కొన్నారు.



# నేత్ర దాత చిదురాల వెంకటయ్యకు ఘన నివాళులు

**నేత్ర దానం చేయండి మరొకరికి చూపు ను ప్రసాదించండి - నేత్ర దానం పై అవగాహన కల్పించిన సదాశయ ఫౌండేషన్**

**జమ్మికుంట, జులై 15 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణానికి చెందిన చిదురాల వెంకటయ్య ఇటీవల మృతిచెందగా అతని కుటుంబ సభ్యులు వెంకటయ్య నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ద్వారా నేత్రదానం చేయడం జరిగింది. సోమవారం వెంకటయ్య సంస్మరణ సభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి వచ్చేసిన సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో వెంకటయ్య చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ, మన మరణం తర్వాత కూడా మన కళ్ళను దానం చేయడం వల్ల ఇద్దరు అందులకు చూపును అందించిన వారం అవుతామని ఆయన తెలిపారు. నేత్రదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని నేత్రదానం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచు కోవాలని ఆయన సూచించారు. చిదురాల వెంకటయ్య నేత్రాలను సదాశియ ఫౌండేషన్ ద్వారా అందించిన వారి కుటుంబ సభ్యులు చిదురాల కృష్ణమూర్తి భాస్కర్ నరేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మనిషి మరణానంతరం మార్కెట్లో దొరకని నేత్ర అవయవ శరీర దానా లను చేయడానికి ప్రజలు ముందుకు రావాలని మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య



కుటుంబ సభ్యులతో పాటు చిదురాల శ్రీనివాస్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు ఈ యాంసాని సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్ర బృందం

### 2007-08 బ్యాచ్ పోలీస్ మిత్రుల ఆర్థిక సహాయం



**జమ్మికుంట, జులై 15 (నినాదం న్యూస్)** జమ్మికుంట పట్టణానికి చెందిన తుమ్మల కుమారస్వామి 2007బి08 బ్యాచ్ కానిస్టేబుల్ గా ఎంపికై 17 సంవత్సరాలు వారి మిత్రులతో ఉద్యోగం నిర్వహించి అందరితో కలిసి మెలిసి ఉండేవాడు. అకస్మాత్తుగా అనారోగ్య కారణాలవల్ల కుమారస్వామి మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి మిత్రులందరు కలిసి అండగా ఉండాలని ఉద్దేశంతో వారి కుటుంబానికి 1,20,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. కుమారస్వామి వారి మిత్రులందరితో కలిసి ఉన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆవేదనకు లోనయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడు తమను వదిలి వెళ్ళడం బాధాకర విషయం అని, వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. తుమ్మల కుమార స్వామి కుటుంబానికి కొంత ఆర్థిక భరోసాని కల్పించడం మా బాధ్యత అని చెప్పడం జరిగింది.వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రానున్న రోజులలో కూడా వారి కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా "అన్ని బంధాల కన్నా స్నేహబంధమే గొప్పది అని " రుజువు చేశారు వారి మిత్రులు. ఈ కార్యక్రమంలో 2007-08 బ్యాచ్ మేట్స్, స్థానిక స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్, అడిషనల్ కలెక్టర్ సుడా అధికారులతో సమీక్షా సమావేశం



**కరీంనగర్, జులై 15(నినాదం న్యూస్):** సుడా కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా వైస్ చైర్మన్ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సోమవారం సిబ్బంది అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సుడా పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అక్రమ లేఅవుట్ ల విషయంలో ఉదాసీనత పనికిరాదని సుడా కు రెవెన్యూ పెంచాలని ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ లు పరిశీలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## నూతన కమిటీని మేము ఒప్పుకోము



**సిర్పూర్, జూలై 15(నినాదం న్యూస్):** కాగజ్నగర్ లోని రిటైర్డ్ ఎంప్లా యీస్ భవనంలో 14న ఆదివారం కోలావార్ (మన్నేవార్) సేవ సంఘం ఆద్వర్యంలో కొంతమంది సంఘ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి, ఆ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక అయినట్లు ప్రకటించుకొని సంఘాన్ని తప్పుతోవ పట్టించే విధంగా కుట్రలు చేస్తున్నారని, జాతీయ, రాష్ట్ర మాతృ సంఘానికి ఎలాంటి సమాచారం లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని జిల్లా అధ్యక్షుడు డబ్బా బాబు ప్రశ్నించారు. సోమవారం కౌటాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు సంఘానికి నష్టం కలిగే విధంగా సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటించడాన్ని కొమ్రంభీమ్ కోలావర్ జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు, కమిటీ నాయకులు, కొలావార్ ప్రజల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ నూతన కమిటీకి కొలావర్ కుల సంఘానికి మాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. మేము గౌరవ జాతీయ అధ్యక్షులు సుంకే కిష్టయ్య మరియు రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య గారి నాయకత్వం లో వారితో పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక పై ఇలాంటి చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.

# విధ్యార్థుల వినూత్న ఆలోచనలకు వేదిక ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్

**- పార్సి అశోక్, జిల్లా విద్యాశాఖ అధికారి, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 15(నినాదం న్యూస్):** 2024-25 సంవత్సరానికి గాను ఇంస్ప్రైర్ మనక్ అవార్డు ల నామినేషన్లు జిల్లా లోని ప్రతి పాఠశాల నుండి తప్పక 5 నామినేషన్లు పంపించాలని జిల్లా విద్యాధికారి పార్సీ అశోక్ కోరారు. పాఠశాల స్థాయి విద్యా ర్థుల మేధస్సును పదును పెట్టడానికి, వారిలోని వినూత్న ఆలోచనలు బహిర్గతం చేసి నూతన ఆవిష్కరణలు కనిపెట్టడానికి, సమాజంలో అపరి ష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు రావడానికి ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ ఒక వేదికగా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుండి తప్పక ఐదు నామినేషన్లు పంపేలా ప్రోత్సహించి విద్యార్థులకు ఈ సదవకాశాన్ని అందనివ్వాలని అన్నారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి, రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎంపిక అయితే విద్యార్థులకు మంచి భవిష్యత్తుకు పునాది అవుతుందని తెలియజేశారు. జాతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, భరత ప్రభుత్వం , వారి ఇన్స్పైర్ అవార్డ్స్- మనక్ స్కీమ్ అనేది 10-15 సంవత్సరాల మధ్య మరియు 6-10వ తరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థులలో సృజనాత్మక/ వినూత్న ఆలోచనలను పెంపొందించే ప్రాథమిక లక్ష్యంతో సైన్స్ %డ% టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అమలు చేసిన ఫ్లాగ్షిప్ ప్రోగ్రామ్. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నామినేషన్లను పంపిస్తే వారి ఎంపికైనట్లయితే వారికి ప్రోత్సాహంగా పదివేల రూపాయలు నగదు విద్యార్థి యొక్క సొంత ఖాతాలో జమ అవుతుందని తెలియజేశారు కనుక తప్పక విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని అధిక సంఖ్యలో జిల్లా నుండి విద్యార్థుల నామినేషన్లు పంపించాలని సూచించారు.ఏవైన సందెహాలుంటె జిల్లా సైన్స్ అధికారి కటుకము మధూకర్ ను సంప్రదించాలని కోరారు. ఇన్స్పైర్ మనక్ స్కీమ్ దేశవ్యాప్తంగా ఐదు లక్షలకు పైగా మధ్య మరియు ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల నుండి ఒక మిలియన్ అసలైన / వినూత్న సామాజిక అవసరాలు మరియు అనువర్తనాలను తీర్చగల సామర్థ్యం ఉన్న ఉత్తమ ఆలోచనలను ఎంపిక చేస్తుంది, తద్వారా ఈ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రోటోటైప్ మరియు ఉత్పత్తి అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం విద్యార్థులను ప్రోత్సహిస్తుంది. 2024-25 సంవత్సరానికి మేనేజ్ మెంట్ ఆఫ్ ఇన్స్పైర్ అవార్డ్ స్కీమ్, సిస్టమ్ ద్వారా ఆన్లైన్ నామినేషన్లు 1 జులై నుండి 15 సెప్టెంబర్, 2024 వరకు నామినేశన్ లు చేసుకోవచునని తెలిపారు.ఇన్స్పైర్ అవార్డ్ మనక్ స్కీమ్ కింద రెజిస్ట్రేషన్ చేసుకున్న పాఠశాలలు, భారత ప్రభుత్వం లోని డిపార్టెమ్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం వారి ఇ-మేనేజ్మెంట్ ఆఫ్ ఇన్స్పైర్ అవార్డ్ స్కీమ్, వెబ్ పోర్టల్ ద్వారా లింక్ క్లిక్ చేసి ఆన్లైన్ మోడ్ ద్వారా నామినేశను చేసుకోవచును.

# బిసి కాలనీకి వెళ్లే రహదారిని పునరుద్ధరించాలి



**మిర్యాలగూడ, జూలై 15:-(నినాదం న్యూస్)** మిర్యాలగూడ మండలం జేత్య తండా గ్రామపంచాయతీలోని బిసి కాలనీ వెళ్ళే దారిని మూసివేశారని పునరుద్ధరించాలని కోరుతూ గ్రామస్తులు స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేశారు. విషయాన్ని అధికారులు దృష్టికి 35 కుటుంబాల ప్రజలు తీసుకురావడం జరిగిందని 35 సంవత్సరాలుగా లేని పంచాయతీ ఈ మధ్యకాలంలో కొంతమంది కావాలని ఎస్టీ, బీసీ ప్రజల మధ్య వివక్షత తీసుకొచ్చి బాటను పూడిపారన్నారు. బీసీ ప్రజలు చనిపోతే మా ఇండ్ల మధ్య నుంచి తీసుకురావద్దని వివక్షత చూపుతూ బాటను పూడిపేశారన్నారు. సొంత భూములు బాటను నడవద్దని ఆంక్షలు విధించారన్నారు. ఎస్టి, బిసి ఇళ్లన్నీ కూడా గ్రామపంచాయతీ రికార్డులో నమోదయి ఉన్నాయని, ఇళ్ల స్థలాలు బాటలు గ్రామ కంఠం పరిధిలోకి వచ్చాయన్నారు. 35 ఏళ్లుగా కలిసి ఉన్న ఎస్టీ బీసీ ప్రజలను తమ స్వార్థం కోసం కుల తత్వంతో రెచ్చగొడుతున్నారన్నారు. వెంటనే పరిష్కారం చేయాలని ఆర్డీఓ జి.శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్.హరిబాబులను మళ్లీ కోరారు. బాటను రెవిన్యూ, పోలీస్ అధికారులు కూడా సందర్శించి విచారణ కూడా చేశారన్నారు. అయినా బజారుకు అడ్డంగా కట్టిన గోడను తీసివేయకుండా అలాగే ఉంచారన్నారు. 35 కుటుంబాల బీసీ ప్రజలకు ఎక్కడ నుంచి వెళ్లే దారి లేదని చుట్టూ పంట పొలాలు విద్యార్థులు చదువుకునేందుకు ఏదైనా ఆపద వచ్చిన ప్రజలు హాస్పిటల్ కి వెళ్ళేందుకు చాలా ఇబ్బందిగా ఉన్నదని తమరు వెంటనే సమస్యను పరిష్కరించాలని అఖిలభారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సహాయ కార్యదర్శి పొత్తుగంటి, కాశీ, మాజీ ఉప సర్పంచ్ చిర్ర మల్లేష్, రమణ, శ్రీను, ఎలకాని శ్రీను, దొండ నాగయ్య, హరి, నారాయణలు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో నీలాద్రి హాస్పిటల్ వైద్యుల ప్రత్యేక పూజలు



**చింతపల్లి, జూలై 15 ( నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో హైదరాబాదులోని నీలాద్రి హాస్పిటల్‌కు చెందిన వైద్యులు సిద్ధార్థ్ , ఆశాజ్యోతి లు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు తడకమళ్ళ శ్రీనివాస్ వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ పూజారులు వైద్యులతో పాటు నీలాద్రి హాస్పిటల్ సిబ్బందికి ఆశీర్వచనం పలికారు.ఈ కార్యక్రమంలో నీలాద్రి హాస్పిటల్ వైద్య సిబ్బంది చంద్రశేఖర్, వెంకటేష్, ఓంకార్, రాజు, కృష్ణ,ప్రవీణ్, ప్రశాంత్, మణిదీప్, శ్రీకాంత్,సైదులు, ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీ, కోశాధికారి గోవిందు ప్రసాద్, పోల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా అమ్మితే కఠిన చర్యలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 15(నినాదం న్యూస్):** నిషేధిత గుట్కా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... పట్టణ సీఐ రాజశేఖర్ సిబ్బందితో విశ్వసనీయమైన సమాచారం మేరకు శనివారం తెల్లవారు జామున శంకర్ విలాస్ సెంటర్ వద్ద అనుమానాస్పదంగా రెండు వాహనాలు కనిపించడంతో తనిఖీ చేయగా ఆటోలలో ప్రభుత్వం నిషేధించిన 11 లక్షల విలువైన గుట్కా బస్తాలను అక్రమంగా తరలిస్తుండడంతో స్వాధీనం చేసుకున్నామని అన్నారు. సూర్యాపేట పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన మాయ దేవర శివ సత్తి కొంతకాలంగా కర్ణాటక ప్రాంతం నుండి కైని కోనుగోలు చేసి సూర్యాపేట పట్టణముకు తీసుకువచ్చి పాన్ షాపులకు విక్రయిస్తూ డబ్బులు సంపాదించేవాడని తెలిపారు. శివసత్తి ఆటో డ్రైవర్ యర్రం శెట్టి నవీన్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని పేర్కొన్నారు. కేసును చేదించడంలో సహాయపడిన ఎస్సై మహేంద్రనాథ్ ఇతర సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరావు, డిఎస్పి రవి పాల్గొన్నారు.